


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక



తిరుపతి నెల్లూరు



సోమవారం - డిసెంబర్ - 11 2023 పేజీలు : 8


# మనసున్న మారాజు ఆర్డీవో కిరణ్ కుమార్

- త్యాగం కూడా గర్వపడే మంచి మనసున్న అధికారి
- కష్టాల్లో ఉన్న వారు ఎవరైనా వారికి నేనున్నానంటూ సాయమందిస్తారు
- మానవతా దృక్పథంతో స్పందిస్తారు
- ప్రజలకు సేవ చేయడంలో ముందుంటారు
- పేదలకు సాయం చేయడం ఆయన నైజం..
- ఆర్డీఓనే చేయగలడు.. ఆర్డీఓనే చేస్తాడు..'
- అనే ప్రజల నమ్మకాన్ని ఆర్డీఓ నిలబెట్టుకుంటారు
- కోట బాలికల ఉన్నత పాఠశాలలో మొక్కల పెంపకం,
- పారిశుధ్య నిర్వహణతో ఆహ్లాదకర వాతావరణం ఉండేలా ఆర్డీఓ నిర్ణయం
- కోటలో కొనసాగుతున్న గూడూరు ఆర్డీఓ కిరణ్ కుమార్ సేవల పరంపర
- హర్షం వ్యక్తం చేసిన ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు
- ఉపాధ్యాయులు, విద్యార్థిని లు, సిబ్బంది

## ప్రజా సేవే ఎజెండా







6

# వైసీపీ పాలనలో అభివృద్ధి శూన్యం

- భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకుని సాగిన టీడీపీ ప్రభుత్వపాలన
- ఒక్కఛాన్స్ పేరుతో ప్రజలను అష్టకష్టాలు పెడుతోన్న జగన్ సర్కార్
- నెల్లూరు 49వ డివిజన్‌లో బాబు ష్యూరిటీ - భవిష్యత్‌కు గ్యారెంటీలో మాజీ మంత్రి నారాయణ
- అన్నీ రకాల ధరలతో పాటు నెల్లూరులో పెరిగిపోతోన్న రౌడీయిజం
- 2024 ఎన్నికల్లో మాజీ మంత్రి నారాయణకు మద్దతివ్వాలని ప్రజలను కోరిన కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి






**నెల్లూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** నెల్లూరు నగర భవిష్యత్‌తరాలను దృష్టిలో పెట్టుకుని టీడీపీ ప్రభుత్వం అభివృద్ధికి ఆ రోజుల్లోనే బాటలు వేస్తే.ఒక్క ఛాన్స్ అని అబద్దాలు చెప్పి అధికారం చేపట్టిన వైసీపీ సర్కార్ ఆంధ్రరాష్ట్రాన్ని శూన్యంలోకి నెట్టేసిందని మాజీ మంత్రి పొంగూరు నారాయణ మండిపడ్డారు. ఆదివారం నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని 49వ డివిజన్ ఈద్గా మిట్టలో బాబు ష్యూరిటీ - భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. డివిజన్‌కు విచ్చేసిన నారాయణకు టీడీపీ శ్రేణులు, ప్రజలు అడుగడుగునా ఘనస్వాగతం పలికారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలతో మాట్లాడిన నారాయణవారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. సమస్యలపై ఆరా తీశారు. వైసీపీ అరాచకపాలనకు స్వస్తి పలికేలా రానున్న 2024 ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీకి పట్టం కట్టాలని ప్రజలను ఆయన కోరారు. తమ ఇళ్లకు వద్దకు వచ్చిన నారాయణను ప్రజలు

..మిగతా 2 లో

# వైసీపీ పాలనలో అభివృద్ధి శూన్యం



**(మొదటిపేజీ తరువాయి)**

ఆప్యాయంగా పలకరించారు. రానున్న ఎన్నికల్లో ఖచ్చితంగా తమ ఓటు ద్వారా మద్దతు తెలియజేస్తామని ప్రజలు ఆయనకు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడుతూ బాబు ష్యూరిటీ – భవిష్యత్‌కు గ్యారెంటీ ద్వారా ప్రజల్లోకి తాము వెళుతుంటే వారి నుంచి విశేష స్పందన వస్తుందన్నారు. వైసీపీ ప్రభుత్వపాలనతో విసిగివేశారిన ప్రజలుటీడీపీ పాలనలో చేసిన అభివృద్ధి ఏమిటో వారే తమకు గుర్తు చేస్తున్నారని చెప్పారు. టీడీపీ చేసిన అభివృద్ధి ఏమిటో ఒక్క ఛాన్స్ పేరుతో అధికారం దక్కించుకుని ప్రజలను ఇబ్బంది పెడుతున్న వైసీపీ చేస్తున్న ఘనకార్యమేమిటో ప్రజలు తమకు వివరిస్తున్నారని తెలిపారు. వైసీపీ పాలనలో అభివృద్ధి శూన్యమని తెలిపిన నారాయణ.టీడీపీ ప్రభుత్వ హయాంలో ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పరిపాలన సాగించామని చెప్పారు. నెల్లూరు నగరంలో కోట్ల రూపాయలు వెచ్చించి అండర్‌గ్రౌండ్ డ్రైనేజి పనులను 90 శాతం పూర్తి చేస్తే.కేవలం 10 శాతం పనులను చేయించలేక వైసీపీ సర్కార్ చతికిలపడిందని ఎద్దేవా చేశారు. భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకుని ఓ ప్రణాళికాబద్ధంగా నెల్లూరును అభివృద్ధి చేసేందుకు టీడీపీ పాలనలో శ్రీకారం చుట్టామని చెప్పారు. అందులో భాగంగానే సంగం బ్యారేజి నుంచి తాగునీటి పథకం, ఏసీ బస్‌షెల్టర్లు, పార్కుల ఆధునీకరణతో పాటు ఎన్నో ప్రజోపకర పనులు చేపట్టామని స్పష్టం చేశారు. కానీ నేడు వైసీపీ పాలన అలా లేదని, కేవలం కొట్లాట, బెదిరింపులు, కేసులు, స్టేషన్లు అంటూ అరాచకపాలన సాగిస్తుందని, ఇది మంచి పద్ధతి కాదని మాజీ మంత్రి పొంగూరు నారాయణ హితవుపలికారు. ఖచ్చితంగా ప్రజాధరణతో 2024 ఎన్నికల్లో టీడీపీ విజయధుంధుభి మోగించబోతుందని, చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా మళ్లీ రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమం వైపు పరుగులు తీయనుందని ఘంటాపథంగా చెప్పారు. అనంతరం రాష్ట్ర టీడీపీ ప్రధానకార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూమాజీ మంత్రి పొంగూరు నారాయణ నెల్లూరుకు చేసిన అభివృద్ధి ఏమిటో ప్రజలే గుర్తు చేస్తున్నారన్నారు. జగన్ పాలనలో విపరీతంగా అన్నీ రకాల ధరలు పెరగడంతో పాటు నెల్లూరులో రౌడీయిజం పెచ్చుమీరిందని మండిపడ్డారు. గొడవల సంస్కృతి టీడీపీకి లేదని, కాదు కూడదు గొడవలే కావాలంటే ఈ దఫా నారాయణ మాట కూడా వినమని, తాడోపేడో తేల్చుకుంటామని సవాల్ విసిరారు. 2024 ఎన్నికలు నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలో ఓ రౌడీకి, ఓ అభివృద్ధి ప్రధాతకు మధ్య జరుగుతున్నాయన్నారు. ప్రజలంతా నారాయణకు మద్దతు ఇచ్చి మంచి మెజార్టీతో గెలిపించి, తిరిగి నెల్లూరును అభివృద్ధి పథంలో నడిపించేందుకు సహకరించాలని కోటంరెడ్డి కోరారు... ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు షేక్ కరిముల్లా, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్లపాక అనురాధ, నగర మహిళా అధ్యక్షురాలు కపిర రేవతి, మాజి జెడ్పిటిసి విజేత రెడ్డి ,డివిజన్ ఇంచార్జ్ ఖాదర్ బాషా,డివిజన్ ప్రెసిడెంట్ బండి ప్రసాద్, రమేష్ రెడ్డి,గౌస్,శ్రీనివాసులు నాయుడు, సీనియర్ న్యాయవాది నన్నేసాహెబ్, టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వాలంటీర్ సుభాషినికి పులివర్తి నాని సతీమణి నివాళి



**తిరుపతి బ్యూరో (ప్రశ్న న్యూస్) :** చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం పెద్ద బయనపల్లి పంచాయతీ శంఖంపల్లి గ్రామానికి చెందిన వాలంటీర్ సుభాషిని మృతి చెందిన విషయం నాయకుల ద్వారా తెలుసుకున్న చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు చంద్రగిరి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి నాయకులతో కలిసి వాలంటీర్ సుభాషిని పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## డా. వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ సిఈఓ గా జెసి డికే బాలాజీ బదిలీలి

### ▸▸ ఇంఛార్జి జెసి గా డిఆర్ఓ పెంచల కిషోర్

**తిరుపతి బ్యూరో ( ప్రశ్న న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టరు డికే బాలాజీ ఆదివారం జాయింట్ కలెక్టర్ బాధ్యతల నుండి రిలీవ్ అయ్యారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు డా. వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ సిఈఓ గా తిరుపతి జెసి డికే బాలాజీ బదిలీ అయిన నేపథ్యంలో వారు నేటి ఆదివారం జెసి బాధ్యతల నుండి రిలీవ్ అయ్యారు. తదుపరి రెగ్యులర్ జెసి నియమించబడే వరకు డిఆర్ఓ పెంచల కిషోర్ ఇంఛార్జి జెసి గా కొనసాగనున్నారు.



# కార్తిక మాస వనభోజనాల్లో నారాయణ



- ▸▸ కాప్స్ రాక్స్ బలిజ ఆధ్వర్యంలో అట్టహాసంగా కార్తీక మాస వనభోజనాలు
- ▸▸ శివునికి అభిషేకం చేసిన మాజీ మంత్రి నారాయణ, రమాదేవి దంపతులు
- ▸▸ కాపుల అభ్యున్నతికి పాటుపడింది తెలుగుదేశంప్రభుత్వమే
- ▸▸ నెల్లూరులో కాపు భవనం నిర్మాణానిక్థి లంతో పాటు నిధులు కూడా కేటాయించాం
- ▸▸ 2024 ఎన్నికల్లో ప్రజలందరు ఆశీర్వదించి గెలిపిస్తే మిగిలిన అభివృద్ధిపనులన్నీ పూర్తి చేస్తాం
- ▸▸ నెల్లూరు కస్తూరిభాకళాక్షేత్రంలో నారాయణ దంపతులను ఘనంగా ఆశీర్వదించిన వేదపండితులు

**నెల్లూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్)**

నెల్లూరు కస్తూరిభాకళాక్షేత్రంలో కాప్స్ రాక్స్ బలిజ ఆధ్వర్యంలో కార్తీక మాస వనభోజనాలు అట్టహాసంగా ఏర్పాటు చేశారు. కాప్స్ రాక్స్ బలిజ వారి ఆహ్వానం మేరకు కార్తీకమాస వనభోజనాలు కార్యక్రమాలకు హాజరైన మాజీ మంత్రి పొంగూరు నారాయణ, రమాదేవి దంపతులకు పూర్ణకుంభం చేతపట్టి వేదమంత్రాలతో అర్చకులు ఘనస్వాగతం పలికి ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం నిర్వహించిన వ్రతం కార్యక్రమంలో పాల్గొన్న నారాయణ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కస్తూరిభాకళాక్షేత్ర ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శివలింగానికి వారు భక్తిశ్రద్ధలతో అభిషేకాలు చేశారు. తదనంతరం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించి కళాకారులను, చిన్నారులను వారు అభినందించారు. జ్యోతిప్రజ్వలన చేసి కార్తీక మాస వనభోజనాల కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ మంత్రి పొంగూరు నారాయణ, రమాదేవి దంపతులను గజమాలతో నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. తదనంతరం అందరితో కలిసి వారు వనభోజనాలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ కాప్స్ రాక్స్ బలిజ ఆధ్వర్యంలో కార్తీక మాస వనభోజనాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. ప్రపంచవ్యాప్తంగా కాప్స్ రాక్స్ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవకార్యక్రమాలను ఆయన అభినందించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా టెక్నాలజీని ఉపయోగించి సేవ చేస్తున్న కాప్స్ రాక్స్ పౌండేషన్ మరింత ఉన్నత స్థితికి చేరాలన్నారు. ఇందుకు తమవంతు సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు. నెల్లూరు నగర పరిధిలో 3 ఎకరాల 40 సెంట్లలో కాపుభవనానికి స్థలం కేటాయించడం టీడీపీ ప్రభుత్వహయాంలోనే జరిగిందన్నారు. అక్కడ కాపుభవనంతో పాటు నిరుపేదలకు వసతిభవనం కోసం డిజైన్ కూడా చేపట్టి ఫండ్స్ కూడా ఇవ్వడం జరిగిందని తెలిపారు. రానున్న 2024లో ప్రజలందరి ఆశీస్సులతో తాము విజయం సాధించాక నెల్లూరులో మిగిలిన పనులన్నీ పూర్తి చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ దఫా జరగనున్న ఎన్నికల్లో ప్రజలందరు ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు మామిడాల మధు , కాప్స్ రాక్స్ బలిజ నాయకులు, టీడీపీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.





ప్రజాప్రశ్న
సోమవారం 11 డిసెంబర్ 2023

## చంద్రబాబుకు మంత్రి కాకాణి చాలెంజ్.. కొన్ని పత్రికలు డైరెక్షన్... చంద్రబాబు యాక్షన్..



**నెల్లూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** నారా చంద్రబాబు నాయుడు బురద రాజకీయాలు మానుకోవాలని ప్రజలకు మేలు చేస్తున్న జగన్మోహన్ రెడ్డిని ప్రభుత్వాన్ని విమర్శలు చేయడం సిగ్గుచేటు అని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ కాకాణి గోవర్ధన్‌రెడ్డి చంద్రబాబు నాయుడు పై రాష్ట్రంలో అభివృద్ధి జగన్మోహన్ రెడ్డి తోనే జరుగుతుందని తెదేప హయాంలో అభివృద్ధి జరగలేదని ఆయన తెలిపారు. మీడియాతో మాట్లాడుతూవ్యవసాయాన్ని కించపరిచేలా మాట్లాడిందే చంద్రబాబే. మిగ్‌జాం తుపాను ప్రభావిత ప్రాంతాల్లో రాష్ట్ర ప్రభుత్వం సహాయక చర్యలు చేపట్టింది. సాయంపై సీఎం జగన్ అధికారులకు ఆదేశాలు జారీ చేయటమే కాకుండా ప్రభావిత ప్రాంతాల్లోనూ పర్యటించి రైతులకు భరోసా ఇచ్చారు. ఇదే సమయంలో గత రెండు రోజులుగా చంద్రబాబు కూడా పర్యటనలు చేశాడు. తుపాను విషయంలో ప్రభుత్వం ఎక్కడ ఏవిధంగా విఫలమైందో చంద్రబాబు స్పష్టంగా చెప్పలేకపోయాడు. చంద్రబాబు మైక్ తీసుకుని ప్రభుత్వంపై బురద చల్లేలా ఆరోపణలు చేస్తున్నారు.

-వ్యవసాయానికి చంద్రబాబు తీసుకున్న చర్యలు ఏమిటో చెప్పగలరా?

సీఎంగా చంద్రబాబు 14 ఏళ్లు పనిచేశారు. 14 ఏళ్లలో అన్నదాతలకు చంద్రబాబు చేసిన మేలు ఏమిటి? పైగా వ్యవసాయాన్ని కించపరిచేలా మాట్లాడిందే చంద్రబాబే. వ్యవసాయం దండగ, ఉచిత విద్యుత్ ఇస్తే.. బట్టలు ఆరేసుకోవాలన్న వ్యక్తి చంద్రబాబు. రైతులు సమస్యలు చెప్పుకోవటానికి వెళ్తే బుల్‌డోజర్‌లతో తొక్కించాలన్న వ్యక్తి చంద్రబాబు. అంతేకాదు రైతులను చంద్రబాబు ఏనాడూ పట్టించుకోలేదు. ప్రజలకు, రైతులకు భరోసా కల్పించిన సీఎం వైఎస్ జగన్‌తుపాను ప్రభావానికి గురైన తిరుపతి జిల్లాలోని స్వర్ణముఖి బ్యారేజ్, బాలిరెడ్డి గ్రామస్తులతో సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖాముఖి చర్చించారు. బాపట్లలోనూ తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి రైతులకు భరోసా ఇచ్చారు. సీఎం జగన్ పర్యటించిన రోజునే చంద్రబాబు కూడా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో కార్యక్రమం ప్రారంభించారు. అయితే తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ప్రభుత్వ వైఫల్యం ఇదని చంద్రబాబు చూపించలేకపోయాడు. దానికి కారణం తుపాను వల్ల నష్టపోయిన ప్రతి ఒక్క రైతునూ ఆదుకున్న ప్రభుత్వం ఇది. ఆయన చూపించడానికి అక్కడ ఎటువంటి పొరపాట్లు లేవన్నది సుస్పష్టం. విపత్తు సమయంలో రాజకీయాలకు అతీతంగా ప్రజలకు అండగా ఉండాలి. సాయం చేయకుండా కేవలం ప్రెస్‌మీట్లకు మాత్రమే చంద్రబాబు, టీడీపీ నాయకులు పరిమితం అయ్యారు. ఇదీ టీడీపీ నాయకుల వైఖరి.

చంద్రబాబు యాక్షన్.. కొన్ని పత్రికలు డైరెక్షన్

నిజానికి, విపత్తుల సమయంలో రైతులకు చంద్రబాబు ఇచ్చిందేమిటీ? చంద్రబాబు కూతలు కూస్తుంటే కొన్ని పత్రికలు రాతలు రాస్తున్నారు. రైతులకు మంచి చేస్తున్న ప్రభుత్వంపై చంద్రబాబు, రామోజీ విషం చిమ్ముతున్నారు. ఒకరు యాక్షన్ మరొకరు డైరెక్షన్ చేస్తున్నారు. గతంలో రైతులను చంద్రబాబు అవమానకరంగా మాట్లాడారు.. వ్యవసాయం దండగ అన్నారు. చంద్రబాబు తాను పరిహారం ఎక్కువగా ఇచ్చామని అవాస్తవాలు ప్రచారం చేస్తున్నాడని మంత్రి కాకాణి మండిపడ్డారు. ఫొటోలకు ఫోజులు ఇవ్వడం చంద్రబాబు నైజం. ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంటే చంద్రబాబుకు కడుపు మంట. ఫొటోలకు ఫోజులు ఇవ్వడం చంద్రబాబు నైజం.. ప్రజలతో మమేకమయ్యే నాయకుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. చంద్రబాబు హయాంలో ఏమైనా ఆయకట్టు సాగు పెంచారా? ప్రకృతి విపత్తుల్లో రైతులకు నష్టం జరిగితే.. రైతులు ఎవరైతే బీమా ప్రీమియం కడితారో వారికి ప్రభుత్వ వాటా చెల్లిస్తానని చెప్పి బీమా రాకుండా రైతులను చంద్రబాబు ముంచారు. ఈరోజు రైతు పంట వేసుకుంటే.. నోటిపై పంటలకు ఈక్రాప్ బుకింగ్ చేయించి పారదర్శకంగా వారికి సంబంధించిన బీమా ప్రీమియం కూడా రాష్ట్ర ప్రభుత్వమే చెల్లిస్తోంది. వైఎస్ఆర్ ఉచిత పంటల బీమా చంద్రబాబు హయాంలో లేదు. చంద్రబాబు వేల కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ బకాయిలు పెట్టారు.

## చెన్నూరులో "నమో కబడ్డీ" పోటీలు

- ఉత్సాహంగా పాల్గొన్న రైతుబిడ్డలు
- విజేతలకు బహుమతులు అందజేసిన బిజెపి కిసాన్ మోర్చా

**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు తిరుపతి జిల్లా, గూడూరు మండలం, చెన్నూరు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో రైతు బిడ్డలకు నమో కబడ్డీ పోటీలు భారతీయ జనతా పార్టీ కిషన్ మోర్చా స్టేట్ జనరల్ సెక్రటరీ వేమారెడ్డి సురేంద్ర నాథ్ రెడ్డి , కిసాన్ మోర్చా కవుల రైతుల సంఘ కన్వీనర్ గాలి ప్రకాష్ నాయుడు , కిషన్ మోర్చా తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు వెంకట సుధాకర్ రాజు , కిషాన్ మోర్చా తిరుపతి జిల్లా జనరల్ సెక్రెటరీ దండు అభిలాష్ రెడ్డిల ఆధ్వర్యంలో





ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు తాము రైతు కుటుంబాలలోని బిడ్డలకు నమో కబడ్డీ కార్యక్రమంలో భాగంగా పోటీలు నిర్వహించామన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ ప్రజలు గర్వించేలా తన పరిపాలన సాగించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఆయన పిలుపుమేరకు రైతు కుటుంబాల్లోని క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఈ పోటీలు ఎంతో ఉపయోగపడతాయని, అందువలన తాము నిర్వహించామన్నారు. ఈ పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రోత్సాహక బహుమతులు, గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా తిరుపతి జిల్లా కార్యవర్గ సభ్యులు పైడి కృష్ణయ్య, కొండయ్య , శ్రీనివాసులు, రైతుల కుటుంబ సభ్యులు, క్రీడాకారులు తదితరులు ఉన్నారు.

## తుపాను బాధితులకు నిత్యావసరాల పంపిణీ

- వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన ఎంపీపీ గడ్డం అరుణ రెడ్డి మండల కన్వీనర్ పాదర్తి హరినాద్ రెడ్డి..
- 25 కేజీల బియ్యం..!!కందిపప్పు,వంటనూనె కేజీ చొప్పున పంపిణీ..!!



**ఓజిలి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** తుఫాన్ వలన ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జనజీవనం అసవ్యస్థమై పలు లోతట్టు ప్రాంతాలు జలమయం కావడం, ఇల్లు కోల్పోవడం వలన తీవ్రంగా నష్టపోయిన కుటుంబాలకు రాష్ట్ర ప్ర భుత్వం మంజూరు చేసిన నిత్యావసర వస్తువులను పంపిణీ చేసే కార్యక్రమం ఎంపీపీ గడ్డం అరుణ రెడ్డి మండల కన్వీనర్ పాదర్తి హరినాద్ రెడ్డి చేపట్టారు. సూళ్లురుపేట నియోజకవర్గ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య ఆదేశాల మేరకు ఆదివారం ఓజిలి మండలం నెమ్మలపూడి పంచాయతీలోని 239 కుటుంబాలకు ఎంపీపీ గడ్డం అరుణారెడ్డి, మండల కన్వీనర్ పాదర్తి హరినాథ్ రెడ్డి,నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎటువంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా ప్రజలకు ఎల్లవేళలా అందు బాటులో ఉంటూ నేనున్నా నంటూ ధైర్యం కల్పిస్తూ..భరోసా ఇస్తున్న గొప్ప మనసున్న వ్యక్తి ఎమ్మెల్యే సంజీవయ్య అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో పర్యటిస్తూ తుఫాను కారణంగా ప్రజలు పడుతున్న ఇబ్బందుల్ని తెలుసుకొని అప్పటికప్పుడూ అధికా రులు దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కార దిశగా నిరంతరం శ్రమిస్తున్న గొప్ప మానవతావాది అన్నా రు. గతంలో కరోనా సమయంలో ప్రజలకు అందిం చిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. మాట ల మనిషి కాదు చేతలు మనిషి అని ఎమ్మెల్యేసంజీ వయ్య మరోసారి నిరూపించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పరంగి ప్రసాద్, ఆర్.ఐ విజయ్ కుమార్ పంచాయతీ సెక్రటరీ రేణుక,వీఆర్ఏలు చిరంజీవి,వెంకటేష్ వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## తుఫాన్ లో నష్టపోయిన వారిని ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైంది

- రాష్ట్ర మహిళా కార్యదర్శి గుండాల లీలావతి

**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** తుఫాన్ లో నష్టపోయిన వారిని ఆదుకోవడంలో వైసీపీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని రాష్ట్ర మహిళా కార్యదర్శి గుండా లీలావతి విమర్శించారు. విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన తుఫాన్ ప్రభావతి ప్రాంతాల పర్యటనలో భాగంగా ముఖ్యంగా గూడూరు నియోజకవర్గ పర్యటన బాధితులకు తీవ్ర నిరాశనుమిగిల్చిందన్నారు. తిరుపతి జిల్లా పరిసరా ప్రాంతాలలో ఆక్వా రైతులు తుఫాన్ ప్రభావంతో తీవ్రంగా నష్టపోయారు, రొయ్యల గుంటలు జల ప్రయాణానికి కొట్టుకుపోయాయి, దీని వల్ల కోట్ల రూపాయలు ఆక్వా రైతులు నష్టపోయారు,కానీ ఆక్వా



రైతులకు ముఖ్యమంత్రి ఎటువంటి హామీ ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికి కొన్ని గ్రామాలలో విద్యుత్ మరియు తాగునీటి సమస్య ప్రధానంగా ఉందన్నారు. వాకాడు మండలం బాలిరెడ్డిపాళెం గ్రామం లో తుఫాన్ వరద బీభత్సం కారణంగా కొట్టుకుపోయిన ఇళ్ల లబ్ధిదారులను కనీసం పలకరింపు కూడా చేయలేని ముఖ్యమంత్రి ఒక జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఉల్లిగడ్డ కి ఉల్లిపాయకి తేడా తెలియని సీఎం, హడావిడి మాటలతో అక్కడినుంచి పరారైనా సీఎం జగన్మోహన్ రెడ్డి అన్నారు. వరి రైతులకు ఇన్సెట్ సబ్సిడీ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం తెలుగుదేశం పాలనలో నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో తుఫాన్ హెచ్చరికలు చేపట్టేవారు. నష్ట నివారణ చర్యలు కూడా తక్షణమే చేపట్టేవారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తుఫాన్ ప్రభావతి ప్రాంతాల్లోని ప్రజలకు విద్యుత్ మరియు త్రాగునీటి సదుపాయం కల్పించాలన్నారు, అదేవిధంగా తుఫాన్ సహాయక సేవలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

ప్రజాప్రశ్న సోమవారం 11 డిసెంబర్ 2023

# ఈ ప్రభుత్వానికి మానవత్వం ఉందా..? రైతులను అదుకోండయ్యా..

**మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి**

**రూ.100 కోట్లు మింగేశారు. కానీ మరమ్మతులకు దిక్కు లేదు**

**మంత్రి , అధికారుల నిర్లక్ష్యంతో కనుపూరు కాలువ రైతులకు కష్టాలు**

**ఎన్ని ఎకరాల్లో ఎంత పంట దెబ్బతిన్నదో చెప్పగలరా?**

**కారులో,గాల్లో తిరిగితే ఏం తెలుస్తుంది నేల మీదకు రాండి..**

**అన్నదాతల కన్నీళ్లు చూడు తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆవేదన**



*మిచౌంగ్ తుఫాన్ ముంచేసింది. చేతికి అందాల్సిన పంటలు కోల్పోయాం. పూర్తిగా నష్టపోయాం. ఇప్పటి వరకు ఒక్కరూ పట్టించుకున్న పాపానపోలేదు. మీరే ఆదుకోవాలి. అది మీ వల్లే సాధ్యం. గతంలో వెంటనే స్పందించేవారు. ప్రస్తుతం మాగోడు ఆలకించే వారేలేరు.. అంటూ తుఫాన్, భారీ వర్షాలకు నష్టపోయిన రైతులు మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఎదుట రైతులు, తుఫాన్ బాధితులుఆవేదన వ్యక్తం చేశారు. తుఫాన్ బాధిత రైతులకు భరోసా కల్పించే కార్యక్రమంలో ఆదివారం రెడ్డి.కందలపాడు సమీపంలో కనుపూరుదారి పొడవునా నీట మునిగిన పంటలను చూసి చలించిపోయారు. తమ బాధలు, కష్టాలు చెప్పుకునేందుకు బారులు తీరిన అన్నదాతలను ఓదారుస్తూ.. ధైర్యం ఇస్తూ.. అండగా ఉంటానని హామీ ఇస్తూ.. మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ పర్యటన సాగింది. రైతుల సమస్యలను విన్న మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అందరికీ న్యాయం జరిగేలా చూస్తానని, దుర్మార్గ ప్రభుత్వం మెడలు వంచైనా సాయం అందించేలా పోరాడతానని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి హామీ ఇచ్చారు.*

**నెల్లూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** అసలు ఈ ప్రభుత్వానికి,ఈ మంత్రికి మానవత్వం ఉందా? పుట్టెడు కష్టాలతో కన్నీళ్లు పెట్టుకుంటున్న రైతన్న లను ఆదుకునేందుకు చేతులు రావా! ఎన్ని ఎకరాల్లో ఏఏ పంటలు ఎంతెంత దెబ్బతిన్నాయో తెలుసా! గాల్లో తిరిగితే ప్రజల కష్టాలు తెలుస్తాయా! ఒక్కసారి నేల మీదకు సీఎం , మంత్రి వస్తే అన్నదాతల అవస్థలు తెలుస్తాయి' అంటూ మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రభుత్వాని అన్న దాతలను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. వెంకటాచలం మండలం కందలపాడు వద్ద కనుపూరు కాలువ పరిశీలన సందర్భంగా మీడియాతో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి.కందలపాడు సమీపంలో కనుపూరు కాలువ 40.7 కిలో మీటరు వద్ద సైఫన్ సైడ్ వాల్ ధ్వంసమై ఏడాది గడుస్తున్నా ఇరిగేషన్ అధికారులకు పట్టడం లేదు .చెరువులోని నీరు కాలువలోకి వెళ్లిపోకుండా రైతులు ఇసుక బస్తాలతో కాపాడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది ఇసుక బస్తాలేసినప్పటికీ నీరు లీక్ అవుతుండటంతో ఆయకట్టు పరిధిలోని 300 ఎకరాల పంట సాగు కష్టమవుతోంది.రూ.50 వేలు ఖర్చుపెట్టి సైడ్ కాలువ కట్టేందుకు కూడా దిక్కులేకుండా పోయింది40.2 కిలోమీటరు వద్ద కూడా సైడ్ వాల్ పడిపోయినా ఎవరూ పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వదిలేశారు .అక్కడ కూడా 300 ఎకరాలకు సంబంధించిన రైతులు కూడా సాగుపై అయోమయ పరిస్థితిని ఎదుర్కొంటున్నారు .ఇప్పటి వరకు వ్యవసాయానికి అవసరమైన త్రీఫేజ్ కరెంట్ సరఫరా ఇవ్వకపోతే అధికారులు, మంత్రి కాకాణి ఏం చేస్తున్నారు .వారం రోజులుగా పల్లెల్లో తాగునీటి సరఫరా లేక రూ.20 పెట్టి క్యాన్లు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి నెలకొందని ఆయన తెలిపారు.గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో టిట్లీ తుఫాను శ్రీకాకుళం జిల్లాను అతలాకుతలం చేస్తే సామాన్య పరిస్థితులు నెలకొనే వరకు సీఎంతో పాటు మంత్రులందరం అక్కడే ఉండి సహాయ చర్యలను పర్యవేక్షించారు అని ఆయన అన్నారు.



24 గంటల్లోనే జనరేటర్ల ద్వారా తాగునీటి సరఫరా పథకాలను పనిచేయించాం. ఇప్పుడు నెల్లూరులో వారం గడుస్తున్నా దిక్కు లేదు అని ఆయన అన్నారు.కనుపూరు కాలువ కింద పంటకు నీళ్లు ఇచ్చినప్పటికీ నిర్వహణ సరిగా లేక రైతులు ఇబ్బంది పడాల్సివస్తోంది తట్ట మట్టి ఎత్తకుండానే ఇరిగేషన్ పనుల పేరుతో సర్వేపల్లి నియోజకవర్గంలో రూ.100 కోట్లు ఎత్తేశారు. కానీ కనుపూరు కాలువ మరమ్మతులకు దిక్కు లేదు అని ఆయన ప్రశ్నించారు.



# ఘనంగా మానవ హక్కుల దినోత్సవం



**తడ ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** ఆదివారం అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జిల్లాలో సామాజిక సేవలు అందిస్తున్న పలువురిని సత్కరించారు.కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ సంపత్ కుమార్ ఆదేశాల మేరకు, స్టేట్ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి , మరియు లక్ష్మీకాంత్ భవాని , రమేష్ సూచన ల మేరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా తిరుపతి జిల్లా తడ మండల పరిధిలోని చల్లాతమ్మ గిరిజన కాలనీలోని 55 కుటుంబాలకు చీరలు పంపిణీ చేసి వారికి భోజనం వసతి కల్పించడం జరిగిందని వారు తెలిపారు.ఆనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ స్వేచ్ఛావాక్ స్వాతంత్ర్యం, సమాజంలో జీవించే హక్కులే మానవ హక్కులని తెలిపారు. ఈ హక్కులను స్వార్ధ ప్రయోజనాల కోసం కాకుండా సమాజంలో అట్టడుగున ఉన్న పేద, బలహీనవర్గాలకు ప్రయోజనం కల్పించేలా ప్రతి ఒక్కరు బాధ్యతలు తీసుకోవాలని కోరారు.మానవ హక్కుల ఆశయాలు వివరించారు. . ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా ఎన్ హెచ్ ఆర్ సి అధ్యక్షులు జడ్డా చంద్ర నాయుడుపేట మండల అధ్యక్షురాలు సావిత్రమ్మ కోట మండలం అధ్యక్షులు ఈశ్వరయ్య ఓజిలి మండల అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్ మరియు బాబు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



# నట్టేట ముంచిన మిచౌంగ్ తుఫాన్

**రైతులను, ప్రజలను ప్రభుత్వంఆదుకోవాలని**

**తేదేపా మండల అధ్యక్షులు విజయ్ కుమార్ నాయుడు డిమాండ్**



**ఓజిలి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** మిచౌంగ్ తుఫాన్ రైతాంగాన్ని, ప్రజలను తీవ్రంగా ఇబ్బందులకు గురి చేసిందని తేదేపా మండల అధ్యక్షులు విజయ్ కుమార్ నాయుడు అన్నారు. ఓజిలి మండలం లోని అన్ని గ్రామాల్లో తుఫాన్ ప్రభావంతో నీటమునిగిన పంట పొలాలను, ప్రజల ఇళ్లను గ్రామాలను వీధులను, చెరువులను ఇటీవల తెలుగుదేశం పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం,మండల నాయకులతో కలిసి పరిశీలించమన్నారు. నష్టపోయిన రైతాంగాన్ని, ప్రజలను, తుఫాన్ బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.తుఫాన్ కారణంగా గ్రామాల్లో ముంపునకు గురైన వరి పంటలను మేము పరిశీలించారు అని ఆయన అన్నారు. ఆరు కాలం కష్టించి పండించిన పంట చేతికొచ్చే సమయంలో మిచౌంగ్ తుఫాన్ రూపంలో వర్షాలు కురిసి వరి, సవక వేరుశనగ మిరప, మామిడి ఇతర పంటలు నీటమునిగాయని అన్నారు. అంతేకాదు కుప్పలు సైతం తడిసిముద్దఅయ్యాయని ఆరోపించారు. భారీ వర్షం, ఈదురు గాలులకు వరి పంటతో సహా ఇతర పంటలు కూడా పూర్తిగా దెబ్బతిన్నట్లు చెప్పుకొచ్చారు. వరిపంట నీటమునగడంతో ధాన్యం తడిస్తే మొలకలు వస్తాయని రైతులు ఆందోళన చెందుతున్నారు.మరికొన్ని రోజుల్లో పంట చేతికి వచ్చిన సమయంలో దెబ్బతింటుంటే ఏమీ చేయలేని పరిస్థితులలో రైతాంగం ఉందని అన్నారు. ఈ తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులు, కౌలు రైతులను, తుఫాన్ బాధితులను ప్రజలను ప్రభుత్వం ఆదుకోవాలని మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ నాయుడు డిమాండ్ చేశారు.రోడ్లు, తెగిపోయి రాకపోకలకు అంతర్యం కలిగిన తాత్కాలిక యుద్ధ ప్రాతిపదికన రోడ్డు బాగు చేయాలని ఆయన కోరారు. త్రాగునీరు లేక అవస్థలు పడుతున్నారని వారికి త్రాగునీటి వసతి కల్పించి వారికి ప్రభుత్వం తరపున సహాయ సహకారాలు అందించాలని కోరారు.ఓజిలి మండలంలో ఉద్యాన పంటలైన మామిడి, నిమ్మ , అరటి, సపోటా తోటలు భారీగా దెబ్బతిని రైతులు నష్టపోతుంటే ఉద్యానవన అధికారులు, వ్యవసాయ రెవెన్యూ, అధికారులు అటువైపు పర్యటించి వారికి తగిన న్యాయం చేసేలా చూడాలని ఆయన కోరారు. యంత్రాంగాన్ని గ్రామాల్లోకి పంపించి వ్యవసాయ ఉద్యానవన పంటలు దెబ్బతిన్న రైతులను పంట నష్టాలను అంచనా వేసి ప్రభుత్వానికి నివేదికించి రైతులకు రావాల్సిన నష్టపరికారాన్ని ప్రభుత్వం ద్వారా రైతులకు అందించే బాధ్యత అధికారుల దేనని అధికారులు మానవతా దృక్పథంతో ఆలోచించి రైతులకు సాయపడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## మిచౌంగ్ తుఫాన్ బాధితులకు ?5000 ఆర్ధిక సహాయాన్ని అందజేసిన బాలచంద్రారెడ్డి..



**సూళ్లూరుపేట ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** మిచౌంగ్ తుపాన్ కారణంగా చెన్నై,నెల్లూరు జిల్లా,తిరుపతి జిల్లా ని భారీ వర్షాలు అతలాకుతలం చేసింది. వరదలతో జనజీవనాన్ని అస్తవ్యస్తం అయ్యింది.పిల్ల, పాపలతో నిరాశ్రాయాలు అయ్యారు. సూళ్లూరుపేట మున్సిపాలిటీ పరిధిలో ఉన్నా,వత్రపాలెం నల్లయిరెడ్డి కాలనీ వరద ముంపుంకు గురిఅయిన్ది. ఈరోజు అక్కడ ప్రజలు కుటుంబాలను సూళ్లూరుపేట చెంగాలమ్మ ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి ప్రజలను పరామర్శించి, గ్రామాన్ని సందర్శించారు.అనంతరం అక్కడ కొన్ని గృహాలను పరిశీలించి. అక్కడ గ్రామస్తుల దినగాదన చూసి చలించిపోయి పెద్ద మనసుతో చాటుకుని, నీకు నేనున్నాను అంటూ ప్రతి కుటుంబనికి ?5000వేల రూపాయలు ఆర్థిక సహాయం పాటు,కొత్త దుస్తులు కొనేందుకు కుటుంబంలో ప్రతి మనిషికి ?1,000 రూపాయలు చొప్పున వారందరికీ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆయన వెంట నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



ప్రజాప్రశ్న
సోమవారం 11 డిసెంబర్ 2023

# నిరుపేదలంటే అంత నిర్లక్ష్యమా?

- జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఉయ్యాల ప్రవీణ్
- వరదతో నష్టపోయామని సాయం అడిగితే హేళనగా మాట్లాడతారా?
- మిచౌంగ్ తుఫాను కారణంగా తీవ్రంగా నష్టపోయిన వట్రపాలెం ప్రాంత వరద బాధితులు..
- వరద సాయం కింద బూజు పట్టిన ఎర్రగడ్డలు,
- బంగాళాదుంపలు, కల్తీ రేషన్ బియ్యం ఇచ్చి
- చేతులు దులుపుకున్న వైసీపీ ప్రభుత్వం..
- సాయం అడిగిన ఆడవారిని కించపరుస్తూ అవమానకరంగా మాట్లాడటం బాధాకరం
- ప్రభుత్వం వెంటనే వారికి న్యాయం చేయాలి



**సూళ్లూరుపేట ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** మిచౌంగ్ తుఫాను కారణంగా నష్టపోయిన ప్రజలకు ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఉయ్యాల ప్రవీణ్ డిమాండ్ చేశారు. ఇంట్లో వస్తువులన్నీ నీటిలో మునిగి పనికి రాకుండా పోయాయని, కట్టు బట్టలతో మిగిలామని ప్రజలు స్థానిక ఎం ఎల్ ఏ కి బాధని వ్యక్తం చేస్తే. పేదవారికి ఫ్యాన్ లు, టీవీలు, ఫ్రిడ్జ్ లు ఎందుకని , మీ స్థాయి ఏంటో తెలుసుకొని బతకండి అని బాధితుల్ని కోపగించుకున్న సూళ్లూరుపేట ఎమ్మెల్యే అని ఆయన అన్నారు. ఈ ప్రాంతానికి మాజీ మంత్రి పసల పెంచలయ్య నగర్ అని వాళ మామ పేరు పెట్టుకున్న స్థానిక ఎమ్మెల్యే ఈ ప్రాంత ప్రజల్ని పట్టించుకోక పోవడం బాధాకరంగా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అడుగు లోతు కుంగి పోయిన జగనన్న కాలనీ ఇళ్లలోని ఫ్లోరింగ్ ప్రజలు నానాయాతన పడుతున్నారని ఆయన తెలిపారు. పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు సూళ్లూరుపేట నియోజకవర్గం వరదబాధితులని పరామర్శించిన జనసేన పార్టీ ఇంచార్జి ఉయ్యాల ప్రవీణ్ కుమార్ ఆదివారం పర్యటించారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకుసూళ్లూరుపేట మున్సిపాలిటీ వట్రపాలెం ప్రాంత వరద బాధితుల్ని పరామర్శించి, ప్రభుత్వం నుండి బాధితులకి ఏ మేరకు సహాయం అందుతుందో అని వారిని అడిగి తెలుసుకున్నారు. వరద ఉధృతి గురించి ముందస్తుగా ఇక్కడి ప్రజల్ని అప్రమతం చేసి, వారిని సురక్షిత ప్రాతంకి తరలించడంలో ప్రభుత్వ యంత్రాంగం విఫలమైంది. వరదలు కారణంగా ఈ ప్రాంతం లో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారని, రెండు రోజులు వరద నీటిలో ఇళ్ల పైకప్పులు మీద , అటకల మీద కూర్చొని పాములు పురుగుల మధ్య వణుకుతూ ప్రాణాలు కాపాడుకున్నాం అని ఇక్కడి ప్రజలు తెలిపారు. ఇంట్లో సామాన్లు, బట్టలు తో సహా అని వరదల్లో కొట్టుకుని పొయ్యి కట్టుబట్టలతో మిగిలామని, ఇళ్లన్నీ శిధిలమై రోడ్డున పడ్డామని, అయినా ఈ వైసీపీ ప్రభుత్వం ఎటువంటి నష్టపరిహారం ఇవ్వకపోగా బూజు పట్టిన ఎర్రగడ్డలు , కుల్లిపోయిన బంగాళాదుంపలు , ప్లాస్టిక్ బియ్యం కలిపిన రేషన్ బియ్యం ఇచ్చి చేతులు దులుపుకున్నారని, అవి తినడంకన్నా వరదల్లో కొట్టుకొని పోవచ్చని ప్రజలు ఆవేదన వ్యక్తం చేసారు. కనీసం వాటిని వండుకోవాలన్న స్టవ్ లు సిలిండర్లు ఉండాలి కదా మొత్తం వరదల్లో కొట్టుకొని పోయాయని ప్రజలు తెలిపారు. వరద నీటిలో మా ఇళ్ళని మునిగి పోతున్నాయని మమల్ని కాపాడడానికి రెస్క్యూ టీం లు పంపించండి అని ఆడవారు అధికారుల్ని మొరపెట్టుకుంటే రెండు వేలు ఇస్తే ఎక్కడికైనా వస్తారు మీరు మీకెందుకు రెస్క్యూ టీం లు అని వారిని కించపరుస్తూ అవమానించారని ఇక్కడి ఆడవాళ్లు బాధపడ్డారు, మాకు సహాయం చేయకపోయినా పర్వాలేదు కానీ మమల్ని అవమానించిన ఆ వైసీపీ నాయకులూ అధికారులు క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేసారు. అంతే కాకుండా పేదోళ్ళకి టీవీలు, ఫ్యాన్లు, ఫ్రిడ్జి లు ఎందుకని స్థానిక ఎం ల ఏ కిలివేటి సంజీవయ్య గారు తమని అవమానించారని ప్రజలు తెలిజేశారు. వరద బాధితులకి తక్షణమే నష్టపరిహారం ఇవ్వాలని జనసేన పార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తోందని ఉయ్యాల ప్రవీణ్ తెలిపారు, ప్రజలు



బాధల్ని పట్టించుకోకుండా వాళ్ళని అవమానకరంగా మాట్లాడుతున్నారంటే ఈ వైసీపీ నాయకులకి పేదల ప్రాణాలంటే ఎంత చులకన బావమో తెలుస్తోంది. ఎర్రగడ్డ లు బంగాళా దుంపలతో వరద బాధితులు కష్టాలన్నీ తీర్చేసినట్టు పబ్లిసిటీ చేసుకొనే మన ముఖ్యమంత్రిని అతి త్వరలో ఇంటికి పంపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఉయ్యాల ప్రవీణ్ అన్నారు. ఇది ఇలా ఉంటె ఈ ప్రాంతానికి వాలా మామ మీద ప్రేమతో అయన పేరు పెట్టుకున్న ఎం ఎల్ ఏ సంజీవయ్య అందులో కొంత ప్రేమ కూడా ఇక్కడి పేద ప్రజల మీద లేకపోవడం బాధాకరం అని ఉయ్యాల ప్రవీణ్ తెలియజేసారు. వరద ముంపు ప్రాతం లో జగనన్న కాలనీ ఇళ్లు నిర్మచడం అంటే పేద వాడి పైన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కపటి ప్రేమకి నిదర్శనం, ఆ కట్టే ఇళ్ళు కూడా నాసి రకంగా ఎపుడు కూలిపోతాయో తెలియని స్థితిలో ఉన్నాయని, ఫ్లోరింగ్ అడుగు లోతు కుంగిపోయిందని, పేద ప్రజల ప్రాణాలతో ఈ వైసీపీ ప్రభుత్వం చెలగాటం ఆడుతోందని ఉయ్యాల ప్రవీణ్ అన్నారు. రానున్నది జనసేన టీడీపీ ప్రభుత్వం, ఈ ప్రాంతం సమస్యలన్నీ పరిష్కరించుకుని అభివృద్ధి చేస్తాం అని ఇక్కడి ప్రజలకి ఉయ్యాల ప్రవీణ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో సూళ్లూరుపేట మండల అధ్యక్షుడు ఆవాల రమణ, వల్లూరు కిరణ్, శ్రీహరికోట జగదీశ్, నాగరాజు, వంశీ, వీరామహిళ లతా తదితరులు పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థులతో మంత్రి కాకాణి






**నెల్లూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి తనతోపాటు 1979 వ సంవత్సరంలో 10వ తరగతి వరకు విద్యాభ్యాసం చేసిన తన పాత సహ విద్యార్థులు నిర్వహించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొని తన గురువులను సన్మానించారు. మంత్రి కాకాణి మాట్లాడుతూ. 44 సంవత్సరాల సుదీర్ఘకాలం తరువాత అందరం కలుసుకున్న ఈ సందర్భం మరపురాని, మధురమైన తీపి జ్ఞాపకం అని పేర్కొన్నారు. ఒకనాటి తమ విద్యార్థిగా అంచలంచలుగా ఎదిగి రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం సంపాదించుకున్న మంత్రి కాకాణి కి తన తోటి విద్యార్థులందరూ తమ కుటుంబ సభ్యులతో కలిసి అభినందనలతో ముంచెత్తారు. పొదలకూరు జిల్లా పరిషత్ హై స్కూల్ 1979 వ సంవత్సరం పూర్వ విద్యార్థుల సమ్మేళనం భావోద్వేగాల మధ్య అత్యంత కోలాహలంగా, ఉత్సాహంగా, ఉల్లాసంగా సాగింది.

# మాజీ మంత్రి నారాయణ సేవలు భేష్

- నెల్లూరు టీడీపీ శ్రేణులతో టెలికాన్ఫరెన్స్‌లో మాట్లాడిన అధినేత చంద్రబాబు
- బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ, తదితర కార్యక్రమాల ప్రచారంలో నెంబర్ 1లో ఉన్నారని ప్రసంశ
- ఇలాగే కష్టపడి పని చేసి 2024లో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి తెచ్చుకుందాం
- మాజీ మంత్రి నారాయణతో పాటు అబ్దుల్ అజీజ్, కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డితో మాట్లాడిన చంద్రబాబు

**నెల్లూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** తెలుగుదేశంపార్టీ లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మాజీ మంత్రి పొంగూరు నారాయణ చేపడుతున్న సేవలు భేషుగ్గా ఉన్నాయని టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కొనియాడారు. ఆదివారం నెల్లూరు టీడీపీ శ్రేణులతో ఆయన టెలికాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ ప్రసంశలజల్లు కురిపించారు. టీడీపీ లక్ష్యాలు, మ్యానిఫెస్టోను క్షుణ్ణంగా ప్రజలకు వివరించడంలో మాజీ మంత్రి నారాయణతో పాటు టీడీపీ శ్రేణులు ముందంజలో ఉన్నారని ప్రసంశించారు. బాబు ష్యూరిటీ – భవిష్యత్‌కు గ్యారెంటీ, బీఎల్ఏ, బూత్ ఇన్‌చార్జ్‌లు, క్లస్టర్ ఇంన్‌చార్జ్, యూనిట్ ఇన్‌చార్జ్‌లకు ఓటర్ల నమోదుపై అవగాహన కల్పించడంలో గానీ, నూతన ఓటర్లను చేర్పించడం, చేర్పులు–మార్పులు సరిచేయిస్తూ, క్షేత్రస్థాయిలో మాజీ మంత్రి నారాయణ పర్యటిస్తూ అవగాహన కల్పిస్తున్న తీరు ఎంతో చక్కగా ఉందని, ఓ ప్రణాళికబద్ధంగా ముందుకెళుతున్న నారాయణ విధానంగా భేషుగ్గా ఉందని అభినందించారు. అదేవిధంగా ఇటీవల వచ్చిన మిచౌంగ్ తుఫాన్ వల్ల నష్టపోయిన బాధితులను ఆదుకోవడంలో గానీ, బాధితులకు చేయూతనివ్వడంలో గానీ నారాయణ చేస్తున్న సేవలు, ఇందుకు సహకరిస్తున్న నెల్లూరు టీడీపీ శ్రేణుల పనితీరు అభినందనీయమన్నారు. ఇలాగే అందరు కలిసికట్టుగా పని చేసి రానున్న 2024 ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీని అధికాంంలోకి తెచ్చుకునేవిధంగా పని చేయాలని చంద్రబాబునాయుడు నెల్లూరు టీడీపీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం టీడీపీ అధినేత చంద్రబాబునాయుడుతో నెల్లూరు టీడీపీ పార్లమెంటు జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, నారాయణ కాలేజ్ జీఎం విజయభాస్కర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి మాట్లాడారు. మాజీ మంత్రి పొంగూరు నారాయణ సారథ్యంలో క్షేత్రస్థాయిలో టీడీపీ లక్ష్యాన్ని ప్రజల దరి చేర్చేందుకు శ్రమిస్తామని చెప్పారు. టీడీపీ ధ్యేయాన్ని వివరిస్తూ ప్రతి గడపకు వెళ్ళినప్పుడు అనుహ్య స్పందన వస్తుందని వారు చంద్రబాబుతో టెలికాన్ఫరెన్స్ లో చెప్పారు. ఈ సారి టీడీపీకే ఓటు వేస్తామని ప్రజలే భరోసా ఇస్తున్నారని తెలిపారు. రానున్న 2024 ఎన్నికల్లో నెల్లూరు నుండి భారీ మెజారిటీ టీడీపీకి అందజేసేలా పని చేస్తామని మాజీ మంత్రి నారాయణతో పాటు నెల్లూరు టీడీపీ శ్రేణులు. అధినేత చంద్రబాబునాయుడుకు తెలియజేశారు.



ప్రజాప్రశ్న సోమవారం 11 డిసెంబర్ 2023

# మనసున్న మారాజు ఆర్డీవో కిరణ్ కుమార్

త్యాగం కూడా గర్వపడే మంచి మనసున్న అధికారి,గుణవంతుడు . పేదవాళ్లు కష్టంలో ఉంటే హక్కును చేర్చుకుని వర బాధలు తీరుస్తూ, పేద విద్యార్థులకు సాయం అందిస్తూ, గూడూరు నియోజకవర్గంలో మంచి మనసున్న అధికారిగా గూడూరు ఆర్డీఓ కిరణ్ కుమార్ ప్రజల మన్ననలు పొందుతున్నారు.ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం అందరికీ సాధ్యం కాదు. సాయం చేయాలన్న కోరిక బలంగా ఉండాలి. పరిస్థితులు ఎలా ఉన్నా చొచ్చుకెళ్లగలిగే చొరవ కావాలి. అన్నింటికీ మించి తెగింపు ఉండాలి. అదే సమయంలో విమర్శలనైనా, పొగడ్తలనైనా స్వీకరించగలిగే నేర్పుండాలి. అది పై అధికారుల నుంచి కావొచ్చు. స్థానికుల నుంచి కావొచ్చు. మొత్తానికి..ఇలాంటి సేవలో భాగమై ఆపద్బాంధవులుగా నిలుస్తున్నారు గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ నిలిచారు. ప్రత్యక్ష దైవంగా అందరిచే ప్రశంసలందుకున్నారు.

ఎన్నో ఏళ్లుగా అనుభవిస్తున్న కష్టాలు ఓర్చుకుని.. ఏం కావాలో. ఎలా అడగాలో.తెలియని 500 మంది అమాయక విద్యార్థినుల కన్నీళ్లకు ఎవ్వరి మనసూ కరుగలేదు..ఎవరూ స్పందించలేదు.పాఠశాల వైపు కన్నెత్తి చూసిన పాపాన పోలేదు. కంటి తుడుపు చర్య లేదు.ఎవరో ఒకరు వస్తారు. కష్టాలు తీరుస్తారు కదా అని ఎదురు చూసి చూసి అలసిపోయారు.. రక్తం వస్తున్నా రాళ్లపైనే నడక..తగిన సంఖ్యలో బాత్రూంలు లేకపోవడంతో అత్యవసరానికి ఓపిక.. చెప్పలేనంత బాధను పంటి బిగువున అణచి పెట్టుకుని కాలం వెళ్లదీస్తూ నిత్యం నరకం అనుభవిస్తున్న సమయంలో. గూడూరు ఆర్డీఓ కిరణ్ కుమార్ మంచి మనసుతో స్పందించారు. నేనున్నానంటూ ఓ మామయ్య లా.. ముందుకొచ్చారు.. అడిగినదానికి మించి.అవసరానికి మించి.ఊహలకు మించి.పకడ్బందీ ప్రణాళికతో రూ.5 లక్షలు సొంత నిధులు వెచ్చించి పాఠశాలను సర్వాంగసుందరంగా తీర్చిదిద్దబోతున్నారు.. పారిశుద్ధ్యం మెరుగు పరచి, మొక్కలు పెంచి ఆహ్లాద వాతావరణం ఏర్పాటు చేయనున్నారు..

## 'ఆర్డీఓ చేయగలడు.. ఆర్డీఓనే చేస్తాడు..'

ఆర్డీఓ ఆర్డీఓ నే చేస్తాడుఅనే కోట, వాకాడు, చిట్టమూరు మండల ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా ఆర్డీఓ స్పందించారు.సొంత నిధులు రూ.5 లక్షలు వెచ్చించాలని నిర్ణయించగా, జేసీబీ, ట్రాక్టర్లు, కూలీల సాయంతో అభివృద్ధి పనులు మొదలయ్యాయి. పాఠశాలకు రెండు గ్రిల్స్ గేట్లు (మెయిన్ గేట్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పాఠశాలకు మధ్య మరో గేట్), రాళ్లు తేలిన నేలను చదును చేసి కాంక్రీట్ నేల, ఆకతాయిలు ప్రవేశించకుండా ఎత్తైన ప్రహరీ నిర్మాణం, ప్రహరీకి పూతలు, పెయింటింగ్, బాత్రూంలు మరమ్మత్తులు చేసి నీటి వసతి కోసం అనుసంధానంగా వాటర్ ట్యాంక్.. ఇతరులు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వచ్చే వ్యక్తులు ఎవరూ పాఠశాలలోకి రాకుండా వినాయక స్వామి ఆలయం వెనుక నుండి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లేలా దారి ఏర్పాటుతో విద్యార్థినులకు పూర్తి స్థాయిలో భద్రతా సౌకర్యం కల్పించనున్నారు. క్లీన్ అండ్ గ్రీన్ విధానంతో పాఠశాల ఆవరణలో పారిశుద్ధ్యం కోసం ప్రత్యేకంగా నిధులు వెచ్చించి పాఠశాల చుట్టూ మొక్కలు పెంచి ఆహ్లాదకర వాతావరణం నెలకొల్పనున్నారు.

500 మంది విద్యార్థినులు ఆరు నెలలుగా నరకయాతన అనుభవిస్తున్న తాత్కాలిక పరిష్కారం చూపడానికే ప్రజాప్రతినిధులు వెనుకడుగు వేసిన తరుణంలో బాధ్యత కాకపోయినా. విద్యార్థినుల భద్రత తన బాధ్యతగా భావించి శాశ్వతం పరిష్కారం దిశగా ముందుచూపుతో రూ.5 లక్షలు ఖర్చు చేయాలని తలచారు. ఆర్డీఓ మనసున్న మామయ్య అని అనిపించుకున్నారు. శనివారం ఉదయం నుండే పాఠశాలలో యుద్ధప్రాతిపదికన పనులు ప్రారంభం అయ్యాయి.. ఇకనుండి ఆర్డీఓ విజన్ కు అనుగుణంగా నిరవధికంగా కొనసాగనున్నాయి.



**తిరుపతి బ్యూరో ( ప్రశ్న న్యూస్) :** మేము ఏ పని చేయము. చేసే వారిని చెయ్యనివ్వము ..చేస్తే ఊరుకొం బురద జల్లుతాం, విమర్శలు చేస్తాం, అడుగు అడుగున అడ్డుపడుతాం.. అవసరమైతే బదిలీ చేస్తాం.. ఇంకా ఏమైనా చేస్తాం.చేస్తే మేము చేయాలి.. లేకపోతే ప్రజలు పడుతున్న కష్టాలు పడనివ్వండి. మాకు ఏమిటి అన్నట్లుగా కొంతమంది నాయుకులు వ్యవహరించిన తీరు వల్ల కోట ప్రజలు చివరకు విద్యార్థినిలు కుడా సమస్యలు తీవ్ర సమస్యలు పడుతున్నారు.2022 సెప్టెంబర్ లో గూడూరు ఆర్డీవో గా ఎం.కిరణ్ కుమార్ పదవీ బాధ్యతలు చెపట్టారు. అ సమయంలో మాండస్ తుఫాన్ రావడం తో ప్రాణాలకు తెగించి ఎన్నో సాహసాలు చేసి ఎంతోమంది ప్రాణాలు కాపాడారు. ఆ తరువాత కోట శివాలయం ఆక్రమణలు వల్ల నీట మునగడంతో ఆర్డీవో స్పందించి ఆక్రమణలు తొలగించారు. కోట లో మొదలైన ఆర్డీవో ప్రయాణం కోట అభివృద్ధికి బీజలు పడ్డాయి.ఎవ్వరి ఊహలకు అందని విధంగా కోట్లాది రూపాయలతో కోటలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన ఆర్డివో కోట రూపు రేఖలు మార్చారు. ఒక్కసారిగా ఆర్డివో కిరణ్ కుమార్ కు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అభివృద్ధి కి బ్రాండ్ అంబాసిడర్ గా ఆర్డివో మారారు. రియల్ హీరో అనిపించుకున్నారు. అతి తక్కువ సమయంలో ఆర్డివో కు ప్రజల్లో మంచి పేరు వచ్చింది. దింతో ఎన్నో ఏళ్ళు గా రాజకీయాలు చేస్తున్న వారికీ కళ్ళు ఎర్ర అయ్యాయి.అంతే ఆర్డివో చేస్తున్న అభివృద్ధి పై విమర్శలు, అడుగు అడుగున అడ్డంకులు,ఏ విధంగనైనా ఆర్డివో చేస్తున్న అభివృద్ధినీ అడ్డుకోవాలని పద్మవ్యూహాలు పన్ని చివరికి కోట లో జరుగుతున్న అభివృద్ధి పనులు అడ్డుకున్నారు. ఆయన ను బదిలీ చేయాలి విశ్వ ప్రయత్నం చేశారు. భగవంతుడు ఆర్డివో పక్షం నిలబడి ఆయన ను గూడూరు లోనే నిలిచేటట్లు చేశారు. అందుకొనేమో బాబోలు.మిచౌంగ్ తుఫాన్ లో ఎంతోమంది ప్రాణాలు కాపాడి రియల్ హీరో అయ్యారు. వాకాడు మండలం, బాలి రెడ్డి పాళెం కు సాక్షాత్తు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నీ తీసుకోని వచ్చే ప్రయత్నం కేవలం ఆర్డివో కిరణ్ కుమార్ చేసిన రిస్క్యూ ఆపరేషన్ కారణం అనీ చెప్పచ్చు.కోట లో అభివృద్ధి ఆగిపోవడం తో.. ఆ సమయంలో కోట జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల అభివృద్ధి కుడా ఆగిపోయింది. కోట క్రాస్ రోడ్డు నుండి గాంధీ బొమ్మ వరకు రోడ్డు ఆక్రమణలు తొలగించి సెంట్రల్ లైటింగ్, డివైడర్ ఏర్పాటు చేసి రెండు ప్రక్కల సిమెంట్ రోడ్డు వేయాలని ఆర్డివో రంగం సిద్ధం చేశారు. అందులో భాగంగా మెయిన్ రోడ్డు వద్ద నున్న శిథిలావస్థలో కోట జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో రెండు తరగతి గదులు తొలగించారు. అప్పటికె గుంట గా ఉన్న పాఠశాల లో తొలగించిన తరగతి గదులు రభిష్ ను గుంట లో పోసి లెవల్ చేసి కాంక్రిట్ గచ్చు వేయాలి అనీ సిద్ధం చేశారు.తొలగించిన తరగతి గదులు స్థానం లో ప్రహరీ నిర్మించారు. అన్నీ పనులు సాగుతున్న నేపథ్యంలో ఆర్డివో పై విమర్శలు చేసి అభివృద్ధి నీ అడ్డుకున్నారు. దింతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధి కుడా ఆగిపోయింది. అప్పటికే పాఠశాల్లో ఎన్నో సమస్యలు ఉన్నాయి. మరుగుదొడ్లు లేవు, ఉన్న మరగుదొడ్లకు నీటి సౌకర్యం లేదు, గేట్లు, ప్రహరీ లేదు, దీనికి తోడు సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం ఉండటం తో అకతాయి లు వల్ల ఆడపిల్లలు ఇబ్బంది పడుతున్న పరిస్థితి, పిల్లలకు భోజనాలు వండేందుకు గదులు లేని పరిస్థితి ఇలా ఎన్నో సమస్యలు ఉన్న ఒక్క నాయకుడు పట్టించుకొనే పాపాపని పోలేదు.కోట జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఆగిన అభివృద్ధి తో ఆడపిల్లలు ఇబ్బంది పడుతున్నారు. దింతో షోషల్ మీడియా, మీడియా, పత్రికల్లో వరుస కథనాలు, అయినా ఎవ్వరు స్పందించే పరిస్థితి లేకుండా పోయింది. కారణం సొంత నిధులు తో పనులు చేపట్టాలి 5లక్షల రూపాయలు వరకు ఖర్చు అయ్యేపరిస్థితి, అందుకే ఎవ్వరు ముందుకు రాలేదు, చేయలేదు, మాటలు వేరు చేతలు వేరు కదా..మరలా రంగంలోకి ఆర్డివో.ఒక్క రోజుల్లో రూపు రేఖలు మార్పు.కోట జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఆగిన అభివృద్ధి తో ఆడపిల్లలు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో మరలా ఆర్డివో కిరణ్ కుమార్ స్పందించి రంగంలోకి దిగి శనివారం పనులు మొదలు పెట్టి అభివృద్ధి పనులు వేగవంతం చేసి ఒక్క రోజులో పాఠశాల రూపు రేఖలు మార్చారు. పాఠశాల లో కాంక్రిట్ గచ్చు ఏర్పాటు, ప్రహరీ పూత పనులు, గెట్ లు ఏర్పాటు, మరుగుదొడ్లు ఆధునికరణ, సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం కు దారి మల్లింపు ఇలా ఎన్నో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి అభివృద్ధి కి అంబాసిడర్ గా మారారు. కిరణ్ కుమార్ మాట చెప్పాడంటే.చేస్తాడంతే.కిరణ్ మామయ్య స్పందించి మా పాఠశాల అభివృద్ధి చేయడం ఎంతో సంతోషం గా ఉంది అనీ థాంక్యూ కిరణ్ మామయ్య అంటూన్నారు ఆడపిల్లలు.

